క్లుప్తంగా

మెడికల్ ఆఫీసర్‌గా అనిల్‌కుమార్

చిలుకూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్‌గా చిలుకూరు మండల కేంద్రానికి చెందిన డాక్టర్ కస్తూరి అనిల్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే వైద్యం అందేలా చూస్తామని అన్నారు.

ఎంఈఓకు వినతి

చిలుకూరు: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఆ సంఘం పిలుపు మేరకు శాంతి యుత దీక్షలో భాగంగా శుక్రవారం మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంఈఓ గురవయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేసే వరకు పే స్కేల్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తేజ, స్పందన, ఝాన్సీరాణి, సుమలత, విజయనిర్మల, కవిత, రాధ, శ్రీధర్, నరసింహారావు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకును పునరుద్ధరించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పాఠశాలలో తాగునీటి ట్యాంకును వెంటనే పునరుద్ధరించాలని పాఠశాల హెచ్‌ఎం నర్సింహారావు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మూడు నెలలుగా తాగునీటి ట్యాంకుకు నీటి మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వమని కోరినా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని అయన వాపోయారు. ట్యాంకు నుంచి నీటి సరఫరా లేకపోవడంతో ప్రతిరోజు విద్యార్థులు చేతిపంపు వద్ద అన్నం ప్లేట్లు కడుక్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో తాగునీటి ట్యాంక్‌కు మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఇవ్వడంతో పాటు దాతల సహకారంతో పాఠశాలలో విద్యుత్ మోటారు బిగించి ట్యాంకును పునరుద్ధరించి ఇబ్బందులు తొలగించాలని హెచ్‌ఎం, విద్యార్థులు కోరారు.

గిరిజన యువతికి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

నేరేడుచర్ల : ఒకటి కాదు..రెండు కాదు.. ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది.. గిరిజన యువతి. నేరేడుచర్ల మండలం జగనాతండాకు చెందిన అంగోతు రవీందర్ నాయక్–అంబాలి దంపతులది నిరుపేద కుటుంబం. తన కుమార్తెను తల్లిదండ్రులు పట్టుదలతో చదివించారు. దీంతో శాంతి పట్టు వీడకుండా ఎంతో శ్రమించి చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి సత్తా చాటింది. తాజాగా వెలువడిన టీఎస్ పీఎస్‌సీ మల్టీజోన్ జనరల్ జీఎల్‌లో 14వ ర్యాంకు సాధించింది. అదే విధంగా జేఎల్ స్టేట్ 26వ ర్యాంకు, పీజీటీ 30వ ర్యాంకుతో పాటు టీజీటీని కూడా సాధించింది. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన ఆంగోతు శాంతిని గ్రామస్తులతో పాటు తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

క్షేత్రస్థాయి సందర్శన

హుజూర్‌నగర్ : హుజుర్ నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర స్థాయి ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి, గ్రంథాలయాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో ఓపీ చిట్టీలు ఎలా రాస్తారు, రక్త పరీక్షలు ఎలా చేస్తారు, డాక్టర్లు ఎలా చూస్తారు, ఆసుపత్రి విధులు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రంథాలయంలో ఏం పుస్తకాలు ఉంటాయి, పేపర్లు, ఇతర పుస్తకాలు వాటి విభాగాలు ఎలా ఉంటాయో చూపించారు. కార్యక్రమాలలో వైద్యులు ప్రవీణ్ కుమార్, రవి కుమార్, హెచ్‌ఎం జయవాణి దేవి, ఉపాధ్యాయులు మాతంగా ప్రభాకర్ రావు, శ్రీదేవి, జనార్దన్‌రెడ్డి, అరుణారాణి, అన్వేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుజాత, జ్యోతి, వెంకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న దాతలు, నిర్వాహకులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లోగల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం దాతలుగా ఎన్‌ఆర్‌ఐ మ్యాత్– రజిని దంపతులు ఏర్పాటు చేసి ప్రారంభించారు.

నిందితులను శిక్షించాలి

హుజూర్‌నగర్ : మట్టంపల్లి మండలం బీమ్లా తండాకు చెందిన పాచ్య హత్య కేసులో నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్ నగర్‌లోని ఏరియా ఆసుపత్రి వద్ద పాచ్యా మతదేహాన్ని సందర్శించి మృతుని కుటుంబీకులను పరామర్శించారు.

● మంత్రుల పర్యటన



హుజూర్‌నగర్ : మంత్రులు తుమ్మల, పొన్నం, ఉత్తమ్‌లకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



చిలుకూరు : మంత్రులను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



చిలుకూరులో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చి హోటల్లో టీ తాగుతున్న మంత్రులు తుమ్మల, పొన్నం, ఉత్తమ్

ప్రతి హామీని అమలు చేస్తున్నాం

● మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొన్నం



కాపుగల్లులో మాట్లాడుతున్న మంత్రులు

కోదాడ రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం కోదాడ మండలం కాపుగల్లులో అక్కడి నుంచి రెడ్లకుంట వరకు రూ.20 కోట్ల నిధులతో చేపట్టిన రెండులైన్‌ల బీటీ రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ చేశామని, సన్నరకం ధాన్యంకు రూ.500 బోనస్ వస్తుందని, మహిళలకు ఉచిత బస్సు, విద్యుత్‌వంటి హామీలను అమలు చేశామని తెలిపారు. మిగిలినవి కూడా త్వరలోనే చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన వాటికంటే ఎక్కువగా అభివృద్ధి చెస్తుందని తెలిపారు. చేసే అభివృద్ధి కూడా పారదర్శకంగా, నిజాయితీగా చేస్తునామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కాపుగల్లు చైతన్యవంతమైన గ్రామమని, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. కార్య క్రమంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యులు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, రేపూరి వెంకటాచారి, నంబూరి సూర్యం, తొండపు సతీష్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మఠంపల్లి: మండలంలోని కామంచికుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బక్కలచ్చితండాకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త బాణోతోమోహన్ ఇటీవల లారీ ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం ఆపార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మృతుడి భార్యకు రూ.2లక్షల బీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగుపిచ్చయ్య, మాజీ జెట్పీటీసీలు జగన్‌నాయక్,సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల: బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళ్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులను శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేసి నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రజకారుల పాలనను కొనగిస్తుందని, దీనికి నిదర్శనం అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడమేనని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్, పల్లేపంగ నాగరాజు, ఇంజమూరి రాజేష్, గురువయ్య, నవీన్ తదితరులున్నారు.

పాలకవీడు: బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ నాయకులు పెరుమాల్ల సతీష్, నాగయ్య అన్నారు. వారి అరెస్టుకు నిరసనగా శుక్రవారం చలో హైదరాబాదు పిలుపునివ్వడంతో పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమన్నందుకు ప్రభుత్వం అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజల పక్షాన పోరాడతామని అన్నారు. అరెస్టు అయిన వారిలో వీరబాబు, లక్ష్మణ్, వెంకన్న ఉన్నారు.

నడిగూడెం : మాజీ మంత్రి హరీష్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్ వెళ్తున్న నడిగూడెం బీఆర్‌ఎస్ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో ఆ పార్టీ నాయకులు భోనగిరి ఉపేందర్, దున్నా ప్రవీణ్, మేకల వీరబాబు, ఎండి.రఫీ, తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : చలో ట్యాంక్‌బండ్‌కు హైదరాబాద్ తరలుతున్న బీఆర్‌ఎస్ నాయకులను హుజూర్ గనర్‌లో పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు.

● అంబేద్కర్‌కు ఘన నివాళి



కోదాడ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కోదాడ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిలుకూరు : పూలమాల వేస్తున్న జనార్దన్, చేపూరి కొండలు



మునగాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



హుజూర్‌నగర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్ల : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకవీడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మఠంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆకట్టుకున్న ఇంపాక్ట్ మోటివేషనల్ మ్యాజిక్ షో



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ షో ప్రదర్శన

నేరేడుచర్ల : విద్యార్థుల బోధనా సామర్థ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ షో పలువురిని ఆకట్టుకుంది. ఇంపాక్ట్ ట్రైనర్ బాల సురక్ష వాలంటర్ వీరవల్లి శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తితో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంపాక్ట్ క్లబ్ మెజిషియన్ శ్రీకాంత్ గోల్ సెట్టింగ్, మెమరి టెక్నిక్స్, ఈజీ మ్యాథ్స్ స్టడి టెక్నిక్స్‌లపై సంపూర్ణ అవగాహన కల్గించే విధంగా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు మాధవి, రషీద్‌ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, నర్సింహారావు, నాగమణి, వెంకటేశ్వర్లు, భానుమతి, వెంకట్‌రెడ్డి, యాదగిరి, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, లాల్ సాహెబ్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని వినతి

మునగాల: మండలంలోని రేపాల గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ కోరారు . శుక్రవారం గ్రామపంచాయతీ సందర్శనకు వచ్చిన మండల పంచాయతీ అధికారికి ఆయన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మురుగుకాలవలలో చెత్తచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని, తాటినీటి సమస్య తీవ్రంగా ఉందని, అర్హులైన పేదవారికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు చేయించాలని కోరారు. ఉపాధిహామీ పథకం ద్వార ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సొంపంగు జానయ్య, గంట వెంకటేశ్వర్లు, గండు రామస్వామి, పేరెల్లి వెంకన్న, సామాజిక కార్యకర్త పేరెల్లి బాబు, వెంకన్న పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

హుజూర్‌నగర్‌రూరల్ : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో అయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజీతఅంజిరెడ్డి, హెచ్‌ఎంలు శానం గోవర్ధన్, జహీర్ ఆలం,ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పురుషోత్తంరావు, సోమశేఖర్, నాగరాజు, లింగయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో సామర్థ్యం పెంపొందించాలి

మోతె : క్రీడా కారుల్లో సామర్థ్యం పెంపొందించాలని మోతె ఇంచార్జి ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీ వరకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 36 రకాల క్రీడలను నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన విజేతలు మండల స్థాయిలో,మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు జిల్లా స్థాయిలో క్రీడలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర, ఎంఈఓ గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

పాలకవీడు: మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలోని రామాలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్‌వి.సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సుబ్బారావు పేర్కొన్నారు. ఆయన వెంట పేరూరి నాగయ్య, కోటయ్య తదితరులు పాల్గన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సుబ్బారావు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు



మఠంపల్లిలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

మఠంపల్లి: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు..అడిగితే అరెస్టులు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మఠంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని బీమ్లా తండాలో జరిగిన పాచ్యానాయక్ హత్యకేసులో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగుపిచ్చయ్య,మాజీ జెట్పీటీసీలు జగన్‌నాయక్,సైదిరెడ్డి, మాజీ మున్సిపల్‌వైస్ చైర్మన్ నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ,లక్ష్మీనరసింహరాజు, ,మాజీ ఎంటీసీలు సైదమ్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

మట్టపల్లిక్షేత్రం వద్ద కృష్ణానదికి హారతి




కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వద్ద జీవనదిగా అలరారుతున్న పవిత్ర కృష్ణానదికి శుక్రవారం సాయంత్రం అర్చకులు, భక్తులు హారతి ఇచ్చారు.ఈసందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ పల్లకిలో కృష్ణానదిలోని ప్రహ్లద స్నానఘాట్‌కు తరలించారు. ప్రత్యేక పూజులుచేసి హారతులు ఇచ్చారు.ఆలయ ప్రవేశ అనంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్,మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను నిత్యం కళాశాలకు పంపాలి

నడిగూడెం : విద్యార్థులను నిత్యం కళాశాలకు పంపాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా వీరబాబు



ఆలేటి వీరబాబు



వల్లోజు మురళి

మునగాల: నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు లాటరీ పద్ధతిలో అధ్యక్షుడిగా ఆలేటి వీరబాబు, కార్యదర్శిగా వల్లోజు మురళి, కోశాధికారిగా అమరోజు అంజిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్,నాయకులు అమరోజు భాస్కర్, ఆలగడప నాగేశ్వరరావు, శ్రీరాముల సూరయ్య, అక్కినేపల్లి శ్రీను, జంపాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

గరిడేపల్లి : సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లిలోని మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ సీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కాంపాటి శ్రీనివాస్, ఎస్ ఓ శైలజ, సీఆర్పీలు రామకష్ణ అశోక్. నాగేంద్ర మణి ఎల్లయ్య బాబు కృష్ణారావు మంగమ్మ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో...

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ చింతలపాలెంలో మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు ఎంఈఓ శ్రీనివాస్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ: ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని, సీఎం సహాయ నిధి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి కోరారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు.

స్త్రీశక్తి క్యాంటీన్ ప్రారంభం

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన స్త్రీశక్తి క్యాంటీన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దేవాలయ భూముల పరిశీలన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలము చింత్రియాలలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ భూమిని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని దేవాదాయ వాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ అన్నెపర్తి సులోచన అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్ రెడ్డి, మండల సర్వేయర్ సత్యనారాయణ, ఆర్‌ఐ వాసుదేవారావు, ఈఓలు లక్ష్మణరావు, జి కొండా రెడ్డి , టివి చలపతి, వెంకట నారాయణ, శంభిరెడ్డి, అర్చకులు కిషోర్ బాబు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపిక

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంకు చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారిణి పరిమి నాగజ్యోతి రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈనెల 7 నుంచి 10వరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్‌లో జిల్లా జట్టులో నాగజ్యోతి ఆడనున్నట్లు తెలిపారు.

పాతకక్షలతో ఒకరిపై దాడి

గరిడేపల్లి : పాత కక్షలతో దాడి చేయడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అనంతు గురవయ్య పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇనుపరాడ్లతో కొట్టడంతో గురవయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గురువయ్య భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్ల : విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా మండలంలో ఈనెల 7వ తేదీ శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ తెలగరామయ్యగూడెం నుంచి 33/11కేవీ సబ్‌స్టేషన్ ముకుందాపురం వరకు న్యూ 33కేవీ లైన్ పనులు జరుగుతున్నందున మధ్యాహ్నం 1 నుఉంచి సాయంత్రం 5గంటల వరకు 11కేవీ సోమారం ఫీడర్, 11కేవీ కల్లూరు ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెలుగుతల్లి విగ్రహం ఏర్పాటు హర్షణీయం

నేరేడుచర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో తెలుగు తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అని నేరేడుచర్ల బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రాధాన్యతను ఇవ్వడం అభినందనీయం అన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో బీఆర్‌ఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడు కూడా తెలుగు తల్లి కానీ ఉద్యమ కారుల గురించి మాట్లాడలేదన్నారు.సచివాలయంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చాల సంతోషకరంగా ఉందన్నారు.